శ్రీరస్తు.

సకలముముక్షు జనానందకరంబుగా

శ్రీపాలుర్కే బ్రహ్మానందయోగి శిష్యుండగు

శ్రీదేవన నాగనందస్వామి

ప్రణీతంబైన

శ్రీ నాగానందచిద్విలాసశతకమును

శ్రీ వేదాంతకీర్తనలును

శ్రీ వేదాంతకందార్థములును

శ్రీమద్గురుగురుండైన

అన్నావధూతస్వాములవారు చెప్పబడిన

జ్ఞానాష్టకములును

మద్గురుండైన

శ్రీపాలుర్కే బ్రహ్మానందయోగిచే రచియింపంబడిన

వేదాంతానుభవకృతులును

యీగ్రంథమునందు వ్రాయబడి

మ॥ రా॥ రా॥ శ్రీ॥ కొమ్మూరిపుల్లయ్యగారి

స్వకీయ


శ్రీకన్యకాపరమేశ్వరీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపింపబడియె.

బాపట్ల.

దీని వెల రు 0—4—0.

1914.



శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యులగు శ్రీమద్ద్వ్యహా ద్వాశిష్ట సిద్ధాంత నిర్ధారణులగు పరమభూమానంద అన్నావధూత సద్గురుస్వాములవారి పాదారవింద మకరందపిపన్మత్త మనోభృంగుండగు హరిసేక్‌దాసు పదపంకజ చంచరీకుండగు దేవాంగ నాగనందంబను యోగీంద్రునిచే రచియింపబడిన—

ముముక్షైక మోక్ష కందపద్య శతకము.

శ్రీకరిసుతగణనాథుని । ప్రకటముగ సన్నుతింతు భావములోన౯
 । శ్రీగురు హరిశేక్‌దాసులకృప । సాగరమిది నాగనంద
 సత్యానంద॥ ౧

శ్రీరాజేశ్వరికృపచే । కారణగురుఅన్నయార్య కరుణోక్తముల౯ ।
 ధారుణిలోసజ్జనులువి । చారించరె ॥నాగనంద॥ ౨

గురువే బ్రహ్మంబనదగు । గురువిష్ణుమహేశ్వరుండె గురుపుత్రుల
 కు౯ । మరిమరిచెప్పుతగదిక । శరణంబే ॥నాగనంద॥ 3

సత్సంగమెశుభకరమగు । సత్సంగమెశాంతహృదయ సన్నుతలీల౯
 సత్సంగమె నిశ్చలమగు । సత్సంగమె ॥నాగనంద॥ ౪

టక్కుజగంబునమాయకు । చిక్కులబడబోకదృష్టి చలనములేక౯ ।
 నిక్కమని గురునినమ్మితె । చక్కపడు౯ ॥నాగనంద॥ ౫

బయలును బయలునగలుపుక । లయమొందెడి కీలుదెలసి లావణ్య
 ముగా । క్రియదెలసిన యోగులకును । జయమౌరా॥నాగనంద॥

నీలతోయదమధ్యంబున । బాలనుచేకూడుకున్న ఫలమేయిచ్చు౯ ।
 మేలగు పరమానందము । చాలుగవిను ॥నాగనంద॥

గంగా యమునల మధ్యను । శృంగారంబైన రంగు జూచెటివాడు।
ప్పొంగుచు లింగమునంటుచు నె । దుత్సంగంబిడు ॥నాగనంద॥ ౮
జ్ఞానము ధ్యానము జేసిన । మానవులకుముక్తిగలదు మహిలోపల నే ।
జ్ఞానముధ్యానము జేయక । జ్ఞానే నా ॥నాగనంద॥ ౯
భేదాభేదములెంచక । వేదాంతరహస్యమెల్ల యెరిగి తెలివిచే । మో
దంబుబొందిగురుకృప । పాదముగను ॥నాగనంద॥ ౧౦
నాదునిబిందునుగూర్చక । వాదంబులుమానిముక్తి వని తెలొ నెప్పు
డుగా । మోదము జెందేవారికి । సుకసాధనమే ॥నాగనంద॥ ౧౧
గురువుల నిందెలు జేసిన । నరునికినరకంబుగలదు నానావిధముల్ ।
గురిలోగురినిలిపినహరి । సరసుడవే ॥నాగనంద॥ ౧౨
నేటగు కాటుకపత్తుల । వాటము దెలిసున్న వాడె వర యోగిధరగా ।
దీటుగ త్రికూటముఘన । చాటేదిక ॥నాగనంద॥ ౧౩
జంటస్వరంబులువ్రాయుచు । వెంటనెపవనంబుగూర్చి వేడుకతోడగా ।
కంటికిమింటికి రెంటికి । జంటించరు ॥నాగనంద॥ ౧౪
లీలానందము జెందుచు । ఫాలములో జేరిముక్తి పదము నెరిగినగా ।
మేలగుపరమానందము । చాలుగవిను ॥నాగనంద॥ ౧౫
తొమ్మిదితొర్రలకొంపను । నమ్మితిగానమ్మితుదకు చావునుగనరే ।
కుమ్మరికుండలరీతిన । నమ్మితివిడు ॥నాగనంద॥ ౧౬
జగములభ్రాంతులు వదలక । భగవంతుని దెలియలేరు పామరజన
ముల్ । జగములమించినబ్రహ్మ । సగుణంబిడు ॥నాగనంద॥ ౧౭
కాంతలమేనులుజూచక । భ్రాంతులుబొందెదరుమిగుల పామరజన
ముల్ ।గొంతులుగోసుకజచ్చిరి । శాంతముగను ॥నాగనంద॥౧౮
జాతులుమెంచేటయ్యల । నీతులకేముక్తిలేదు నిజముగవినరా । పా
తకిపరహరిగురిగన । చాతౌనా ॥నాగనంద॥ ౧౯
కులోగాగురిలో । పాపలపైనున్నబ్రహ్మ పదవిని గనిరా ।
ము లేకను । శాపంబిదు ॥నాగనంద॥ ౨౦

ఇంతటగలదనిబ్రహ్మము । సంతట లేదన్నవారు ఆర్యులగుదురా ।
యింతటఅంతటబ్రహ్మము । సంతటగను ॥నాగనంద॥ ౨౧

ఏండిగభ్యామధ్యంబున । నిండినపరిపూర్ణ మెరిగినిర్గుణధనమై । యుం
డినగురుభక్తులగన । చను వేలర ॥నాగనంద॥ ౨౨

ఆ గురువుల నెరుగనికుక్కల । మరుగున జేర్చెదరన్న మహిలో జనముల్ ।
గురువుల నెరిగెటిమరుగున । నరముడవౌ ॥నాగనంద॥ ౨౩

మేరునశిఖరము నెక్కిన । మేరువలోరంగులన్ని మెరుపై మెరశెగా ।
మేరువదాటినఖర్మము । చేరదురా ॥నాగనంద॥ ౨౪

ఎన్ని విధంబులజూచిన । పన్నుగ వేదాంతమందె వల్కునుశ్రుతులుగా ।
కంటికికళలో వెలుగున । ప్రాసన్నంబౌ ॥నాగనంద॥ ౨౫

కంటికి లో వెలిబ్రహ్మము । నంటిన శివయోగిగాక వేరేయానా ।
కంటికిమింటికినూత్రము । జంటించర ॥నాగనంద॥ ౨౬

మూలము లేనిది బ్రహ్మము । పోలికె లేగాని దీని పొడుగెంతౌనో ।
యాలా వే రేచింతలు । చాలురయిక ॥నాగనంద॥ ౨౭

వన్నెలున్నె దునుదాటని । చిన్నెలుజదువంగనేల శివుడగుపడునా ।
వెన్నెల వెలుగున శ్రీహరి । ప్రాసన్నముగను ॥నాగనంద॥ ౨౮

దీపంబులెన్నిగలిగిన । దీపంబొక్కటైనబ్రహ్మ ధీరుడెరుగునే । ఆపో
జ్యోతిని నేనని । శాపంబిడు ॥నాగనంద॥ ౨౯

చంచలమతుడే మెరుగును । వంచనగుణమేమి లేని వాడేమెరుగుగా ।
మించినగురుమూర్తినిగని । సంచితమిడు ॥నాగనంద॥ ౩౦

అయ్యల సేవలు జెయ్యని । కొయ్యలకిదిగురుతుపడదుగుణహీనముగా ।
అయ్యల సేవలు జేయక । చయ్యనరా ॥నాగనంద॥ ౩౧

గారడిమహిమలుదూరని । నేరక వేదంబుజదివి నెరిగి తెగాదా । గా
రడిఖర్మలపొందుల । జేరకురా ॥నాగనంద॥ ౩౨

దాసరి వేషము వేసిన । మోసము లేగానిముక్తి మెరిగినగలదా । వా
సునిగూడినముక్తి । శాసనమిది ॥నాగనంద॥

..ంద॥

ఏదారినెరుగనెధవలు । సాధారణముగను గురుని సరిసరిగా బహు ।
వాదాలుజేయుమూర్ఖుడు । సాదెల్లా ॥నాగనంద॥ ౩౪
ఎందుకుయీసంసారము । లెందుకుమాయావిచారమెందుకుదుఃఖం।
బెందుకుసంకల్పములిడ । సంధించర ॥నాగనంద॥ ౩౫
రాతికిపూజలుజేసిన । మాయకులకుతిరిగిమళ్లి మార్గముడేవా । రా
యికిమరిమరిపూజలు । సేయకురా ॥నాగనంద॥ ౩౬
కుండలిబిందునిగూర్చక । ముండలనేకూడుకున్న మోక్షముగలదా ।
రండలమారణమేఘున । ఖాండాలా ॥నాగనంద॥ ౩౭
కొండలుయేరులుదాటుక । దండిగపరిపూర్ణబయలు దరిజేరుకొనే ।
గండములేమియులేక । ప్రచండంబౌ ॥నాగనంద॥ ౩౮
లోకములేనిదిచదివే । పాకముగుర్తెరుగునీవు పరిపూర్ణుండై । యేకం
బ్రహ్మంబెరుగని । సాకారంవు ॥నాగనంద॥ ౩౯
మంత్రంవేదోకనవలె । తంత్రములేనట్టి గురుని దరిజేరుకొనిన ।
ఏమంత్రముయంత్రముగూర్చక । జంత్రించేను ॥నాగనంద॥ ౪౦
భావాభావముదెలసిన । కేవలపరిపూర్ణులందు గురుసేవకులై । భావా
తీతములోనే । సహవాసము ॥నాగనంద॥ ౪౧
మేలైనత్రికూటంబున । చాటేమియులేనిపదవి సత్యగకనిన । దీటే
మిలేకయుండును । జాటరనిక ॥నాగనంద॥ ౪౨
అంగములోలింగంబును । సంగము జేసేటివాడు । సద్గురుమూర్తి ।
అంగములింగము దెలియని । దుష్సంగి విడు ॥నాగనంద॥ ౪౩
నాలుగువాక్యములెరుగని । బాలలుపశుబాలలైరి పరిపరివిధముల్ ।
నాలుగువాక్యముదెలసిన । చాలునురా ॥నాగనంద॥ ౪౪
యుగములుజగములుమించిన । భగవంతునిదెలియువాడె బ్రహ్మజ్ఞా
నా । యుగజగమించినవారికి । జగమేదిర ॥నాగనంద॥ ౪౫
కళలోగన్నది । మొటిలోనేగన్నవాడు శుడుసుమ్మా ।
మేల్కొని । చలిదీరెనె ॥నాగనంద॥ ౪౬

వేదంబులు జదువుటచే । మోదంబునుబొందలేరు ముదముననుమా । వాదంబులుడుగఁగురుఘన । సాధకుడే ॥నాగనంద॥ ౪౭

చక్కనిగురుపాదంబులు । నిక్కముగనరయనమ్మినాడె నిజగురుడశ్యా, మక్కువలన్నియువిడగురి । చక్కనదమను ॥నాగనంద॥ ౪౮

గురువులనెఱుఁగనిపశువులు । నరకమునకుబోతురంటి నయముగ వినుమా । గురుదేవున్నగనయనకు । సరిలేదుర ॥నాగనంద॥ ౪౯

వింతలునింతలుగాదే । చింతలచేగానిశివుని దెలియఁగరాదే । చింతలుబుట్టినచోటను । గురుసంతతిగను ॥నాగనంద॥ ౫౦

ఎంతటివారికినైనా । కాంతలనేజూచిజగముకళవించుండుణ్ । కాంతనుగురిలో వెల్గున । శాంతముగను ॥నాగనంద॥ ౫౧

మాధవరాయునిపదములు । సోదనచేగన్నవాడు సుగుణుండౌనే । వేదనలేమియులేకను । కనుసాధకనే ॥నాగనంద॥ ౫౨

జాతులుమెక్కువయనిమెడి । ఘాతకులనునమ్మరాదు కనరా యయ్యా । నీతులునీమములుండుట । జాతకమది ॥నాగనంద॥ ౫౩

సుందరమైనటిపామును । వందననుగ సాకుచున్న వడిచెడ పీకుణ్ । మందమదగజమునరులకు । జందుకురా ॥నాగనంద॥ ౫౪

పెద్దలదూషణజేసిన । బద్ధులయమధర్మరాజు బాధించునయా । మొద్దులమారణమేమన । సందిడవకు ॥నాగనంద॥ ౫౫

బ్రతుకులునిత్యంబనుకొని । యతులితముగభ్రమతురంతయల్పజనంబుల్ । బ్రతుకులుస్థిరమనినమ్మకు । సతమౌనా ॥నాగనంద॥ ౫౬

కోటికిధనములుకూడిన । కూటికికొరవౌనుగాని కుడువగలేరు । కాటికిపోయ్యేవేళను । కోటొచ్చున ॥నాగనంద॥ ౫౭

ఎక్కడిపుత్రులుబంధువు । లెక్కడిసతిసోదరంబు లెవరికివారే । దొక్కబడిపోవువేళకు । చక్కపడరు ॥నాగనంద॥ ౫౮

జన్మములెత్తుటకష్టము । జన్మములేలేనిగురుని జేరితెగాదా । ఆయలింగముజూపునుగని । జన్మంబిదు ॥నాగనంద॥

తెలివైనజన్మమెత్తుక । తెలివినిబోగొట్టిరనుచు తెలివేమారెన్ ।
తెలివవ్వడాత్మగలచిన । చలితీరుర ॥నాగనంద॥ ౬౦

ఇడాపింగళినాడులు । రేచకమునగట్టిమనను రెయిబవలొక్కటై । జూ
డరనిర్గుణబ్రహ్మను । గనువారిదిరా ॥నాగనంద॥ ౬౧

మనసేయింద్రియవృత్తులు । మనసేతిరోశమనుచు మహిబలుకు శ్రు
తుల్ । మనసేశివుడని వేషిన । జనకపతిర ॥నాగనంద॥ ౬౨

సందెనుదెలుసుకమండిన । సందేహముగాయకున్న వందగువదునా ।
నందటుకొండలపైగా । సంధించర ॥నాగనంద॥ ౬౩

కపటంబుబోవకుండిన । తపమెట్లాసిద్ధిగల్గు తపనులకైనన్ । వ్రపచా
రంబునసిద్ధిక । జపమొందును ॥నాగనంద॥ ౬౪

అండముపిండముదెలియని । బండలకేటుముక్తిగలుగు బహాశోడబడి
నన్ । వడికొండలుదాటినముక్తి । సందేహము॥నాగనంద॥ ౬౫

వట్టిదిశనువనితలచుక । దిట్టముగానమ్మియున్న ధీమలుధరలో । బ
ట్టబయలాత్మగలచిన । చట్టాగా ॥నాగనంద॥ ౬౬

బయలనగాకదలనిదే । బయలనగాముక్తిపదవిపరదేశులకున్ । బయ
లనగామూల్లాషదు । జయముదెరా ॥నాగనంద॥ ౬౭

ఎక్కడజూచినబయలే । చక్కనిదనిభ్రమతురంత సాధుజనంబుల్ ।
మక్కువనొందుచుబయలున । చక్కపరచు ॥నాగనంద॥ ౬౮

బయలులేదొకచోటను । బయలేలేదన్నవాడు పామరుడన్నా ।
బయలేబయలేకన్నను । జయమారా ॥నాగనంద॥ ౬౯

బయలేపొందుగొకురచో । బయలేకనుగొన్నవాడు పరయోగన్నా ।
బయలులో వెలిబయలే । జయపదముర ॥నాగనంద॥ ౭౦

బయలేనన్మకమైనది । బయలునబొజ్యోతివాడు పరశివుడన్నా ।
బయలేపొందనిభయములలో । జయమందర ॥నాగనంద॥ ౭౧

బయలేమూలము లేనిది । బయలునపరుగెత్తువాడు పరహారుడన్నా ।
నేతల్లియుదండ్రియు । జయమొందర ॥నాగనంద॥ ౭౨

బయలోబయలోబయలో । బయలునమొగలేనివాడు పాపోనన్నా।
బయలే పారములేనిది । జయమొందిర ॥నాగనంద॥ ౨౩
కన్నదివిన్నదిబయలే । తిన్నదిమిగిపోవువాడు తిన్నది బయలే । ము
న్నదిమనసరిబయలే । జానవురా ॥నాగనంద॥ ౨౪
బయలంతాకనలేరే । బయలౌనికనలేసినవాడు మానుగుడన్నా । బయ
లే మోక్షలినౌనా । జయమునిమిద ॥నాగనంద॥ ౨౫
బయలేఎంతముశాయను । బయలెరుగనివాడు మిగుల పంతములా
డుర్ । బయలనుపొందనుదిరమా । జయమొందర ॥నాగనంద॥
బయలేహరిహరబ్రహ్మలు । బైలుసపూరంబునంత పరమార్థముగా।
బైలుకువాకలియేదో । జయమారా ॥నాగనంద॥ ౨౭
గురుపాదంబులుయెరుగని । నరపశువుల కెట్లుముక్తి సయముగ దొరు
కుర్ । గురుపాదముకేదొక్కటి । సరిరాదుర ॥నాగనంద॥ ౨౮
వన్నియలేనటిపందుల । పన్నీటనుముంచగానె వరిమళమెరుగా ।
జ్ఞానంబెరుగనివాడొక । సన్యాసా ॥నాగనంద॥ ౨౯
ఆకులుమేసెటిమేకల । జోకనుముక్తులెట్లు పొందగవచ్చుర్ । యీా
కెలుదీసినకోడికి । చాకలువిడె ॥నాగనంద॥ ౩౦
చెప్పలునమలేకుక్కలు । చప్పనమరిచెరుకుసార చవియేమెరుగుర్।
తప్పడువాడికిముక్తులు । చప్పనరా ॥నాగనంద॥ ౩౧
కాటికిబోవకముందే । బూటకములబోకగురుని బోధనుగనరా । మే
లైనముక్తికన్నెకు । సాటేదిర ॥నాగనంద॥ ౩౨
పంచాక్షరిపూరించిన । చంచలగుణమంతదొలగిశాంతముగలుగుర్।
వంచనలేకనుగురుగని । సంచితమిదు ॥నాగనంద॥ ౩౩
దేహము స్థిరమని నమ్మకు । మోహములోజెందబోకు మోసములో
చ్చుర్ । దాహముదీర్చెటిగురువుల।సహాయమె ॥నాగనంద॥ ౩౪
కలిమియునిత్యములేదుర । ఫలమిచ్చెటిగురునివద్ద భావముగనగా
జలవత్రిజలమురీతిని । చలిదీరుర ॥నాగనంద॥

గురుమంత్రంబుసువలచిన । హరిలోనే జేరువాడు అన్యుడుగాడే ।
గురుమంత్రంబును విడుచుట । సరిగాదుర ॥నాగనంద॥ ౮౬

లింగము చోటెరుగని నర । సంగము లేచేయువాడు సరసుడుగాడే ।
రంగుగవిద్యుక్తంబున । సంగమిగను ॥నాగనంద॥ ౮౭

ఆకాశమందుజూచిన । యాకాశవుగాని యితరమేమియుగాదుర ।
యాకాశయ తేరంగని । నాకారిడు ॥నాగనంద॥ ౮౮

ఉపవాసంబులు జేసిన । అపచారముబోక గాని యుపచారానా ।
వుపవాసమూర్ధకుండలి । జపసంగది ॥నాగనంద॥ ౮౯

దేహము దేవాలయమని । సోహమనేలింగడనుచు శ్రుతులనుబలికెర ।
మోహముచేగురులెరగనె । సాహసమిది ॥నాగనంద॥ ౯౦

తంత్రముచేగురుజక్కడు । యంత్రములేనట్టిగురుడు యెందుకుజక్కర
తంత్రముసుషుమ్నగొందది । జంత్రింబడు ॥నాగనంద॥ ౯౧

గురుపాదంబులునెరుగని । నరునకునికనరకమంటి నమ్మికవినుమా ।
గురుపాదంబులునెరిగిన । సరసము గను ॥నాగనంద॥ ౯౨

గురువే బ్రహ్మనివేడిన । పరలోకము జేరువాడు పసివాడైనర ।
హరుడే బ్రహ్మవఘూత । విచారంబిది ॥నాగనంద॥ ౯౩

దాసానిదాసు లేలిన । వాసునికనుగొన్నవాడె వసుధలో పెద్దా ।
దాసవహునేర దాసులగురు । శాసనమిది ॥నాగనంద॥ ౯౪

దేవాంగవంశకులజుడు । దేవనవీరయ్యపుత్రి దేవరపుత్రి ।
దేవాయీశ్వరికృపఘున । సేవకుడే ॥నాగనంద॥ ౯౫

పెద్దలజూచినక్షణమున । పెద్దలసేవించువాడు బ్రహ్మజ్ఞానా ।
పెద్దలనటుదూషించిన । సద్ధర్మము ॥నాగనంద॥ ౯౬

సాంబశివాయనిపలుకుచు । శాంభవిచేవరములంది శతపద్యంబుల్ ।
డంబము లేకను దెలిపితి । సంబరమున ॥నాగనంద॥ ౯౭

పొట్టకిచదువులుచదివిన । బూటకమేగాని గురునిబోధకుసాటె ।
...గోముకుతొండము । సాటెకరికి ॥నాగనంద॥ ౯౮

చదువులు శాస్త్రంబులుభువి । ముదమునఓస్వాలునేను మొదటికి దెలి
యఁగ । పదపడివద్దురుకృపగని । పదమలముగ ॥నాగనంద॥ ౯౯

ఆకలికన్నముబెట్టని । కాపులకేటుముక్తిగలుగు కలియుగమందుఁ ।
చాకలివాస్త్రైపుట్టని । చాకింతురు ॥నాగనంద॥ ౧౦౦

వక్కడెలోకరక్షకుడు । నొక్కడెవిక్కు చరాచరంబులఁగ ।
నొక్కడెయేకలింగప్రభు । చక్కనగను ॥నాగనంద॥ ౧౦౧

దిమ్మరిగుణములు వదలిన । కమ్మరివాస్త్రైనముక్తి గలయుటనిజమే ।
నిమ్మతి నిర్గుణధనఘన । సమ్మతిరా ॥నాగనంద॥ ౧౦౨

ఇరువైనాలుగుమించిన । పరతత్వంబొకటెముక్తి పరమగురులకుఁ ।
పరిపరివిధముల గురిగన । సరిగాదుర ॥నాగనంద॥ ౧౦౩

ముక్కులుబట్టుక కొందరు । చిక్కులబడిలేవలేక జివ్వుకుచునుందుర్ ।
ముక్కున బుపగట్టినగురి । చక్కనమును ॥నాగనంద॥ ౧౦౪

నాళము నడినాళంబున । మేళముచేయున్నవాడు మేటగునన్నా ।
నాళము తాళము దెలసుక । జాలిమువ్వుర ॥నాగనంద॥ ౧౦౫

అంత్యములేనిది బ్రహ్మము । శాంతముచేగిన్నవాడు జ్ఞానౌనన్నా ।
శాంతమువదలకబ్రహ్మను । గనుశాంతుడవే ॥నాగనంద॥ ౧౦౬

రావూరిపేటపురమున । దేవనవీరయ్యపుత్రి దేవరప్పుత్రి ।
దేవాయిశ్వరికృపఘన । సేవకుడే ॥నాగనంద॥ ౧౦౭

అరయగనీనూటెనిమిది । వరపద్యంబులనుగూర్చి వసుధలోనేనుఁ ।
గురునాద హాలశేఁదాసున । కర్పించితి ॥నాగనంద॥ ౧౦౮

నాగనందశతకం సంపూర్ణము.

ఇది శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్యవర్యులగు శ్రీమత్బృహద్వాశిష్ఠ సిద్ధాంత
నిర్ధారణులైన శ్రీమత్పరమభూమానంద అన్నావధూతస్వాములవారి పాదార
విందమకరంద పిపాసమత్త మనోభృంగుండును శ్రీహాలసేఁదాసుల
వారి పాదారవింద మకరంద పిపాసమత్త మనోల్లాసచిన్మయా
నంద భరితుండునుఅగు శ్రీనాగానందస్వామి ప్రణీతం
బయిన శ్రీనాగానంద చిద్విలాస శతకము
సంపూర్ణము.

హరి-ఓం.

శ్రీగురుభ్యోనమః—శ్రీపరమగురుభ్యోనమః॥

శ్రీలక్ష్మీనారాయణాయనమః॥

శ్రీపరమగురువులగు అన్నావధూతస్వాములవారు

జెప్పబడిన జ్ఞానాష్టకములు.

అకారం ఉకారం మకారం తృతీయం త్రయావస్తలోకత్రయం।
పంచభూతం సమస్తం సవాచార్థమిథ్యస్వరూపం పరఃబ్రహ్మల
త్వార్థమేకం ॥శివోహం శివోహం॥ ౧

దినంనైవమెనైవమెరాత్రి। సంధ్యానకాలం। నస్నానం। నమంత్రం। న
హోమం।నదామేకమాధ్యాంత నూన్యం।బనంతం।పర॥ ౨

నమేచక్షుఃజింహ్వాత్వచఘ్రాణకర్ణౌ। నవాక్పాణిపాదౌ। నమేపాయు
పస్తౌ। నమేప్రాణపంచౌ। నమేస్థూలసూక్ష్మం। పర॥ 3

నగోత్రంనశీలం। నమోజాతిభేదా। నమాతాపితావానమె। శ
త్రుమిత్రనచాదిర్నమధ్యం। నశాంతం। నరూపం। పర॥ ౪

నరుద్రానవిష్ణుర్నమేవాణినాథా। నచాత్మ పరాత్మ। నజీవో। న
యీశా। నమేసద్గురూశిష్యదేవో। నభక్తి॥ పర॥ ౫

నచాహం। నచిత్తం। నమేబుద్ధిరూపం। నమేమానసన్నైవాతా
పత్రియాణాం। నిరర్థాదిసర్వం। నిరాభాసతూర్యం। పర॥ ౬

నచాస్తిర్నభాతిర్నచానందమాహం। ననాస్థిర్ననామం। నమేధ
ర్మఖర్మ। నసోపాదిసత్యం। నసత్యం నదేహం। పర॥ ౭

పరఃబ్రహ్మమేకం। పరంజ్యోతితత్వం। సవాచార్థభావం। మిదం।
సర్వమాయామయం। దృశ్యజాలం। పర॥ ౮

శ్లో॥ అన్నయార్యకృతంస్తోత్రం। శివజ్ఞానాష్టకంసదా।
యఃపఠేత్ భక్తిసంయుక్తో। సయాతి పరమాంగతి॥

శ్లో॥ అఖండభూమండలసాదుమండనా। బృహద్వాశిష్టాన్మయ చిం
టికు.. దుచంద్రమాం। విద్యానిధితత్వసుభూషణోజ్వలా। అన్నావ
..గాషె ఆత్మవిదాః శిఖామణి॥

కం॥ అన్నావధూత గరుడని । పన్నుగ వేదాంతశాస్త్ర పక్షములిన ర్తన । విన్ననై వాదిభుజగము । లన్నా మస్తకము లొంగచె యాశ్చర్యమెకదా॥

శ్రీపరమగురువులగు అన్నావధూతస్వాములవారు జెప్పిన
అఖండబోధానంద కృతి॥

మధ్యమావతి—అటతాళం॥

పల్లవి॥ ఎన్నివుపదేశములూ। యేగణించెదనో । అనుపల్లవి॥ అన్నిటికిమూలమై । యాత్మనేనై యుండి ॥ఎన్ని॥ చరణములు॥అన్ని దేశములందు । అన్నికాలములందు । అమలమ్మైనేను । అన్నిటిని వెలుగుచునూ । అన్నియునునేగాక । అన్నిటికిసాక్షినై । ఆబ్రహ్మ నేనేనూ ॥ఎన్ని॥ హరిహరబ్రహ్మాది । అణువులందునేనే । నరతిగాది జంతువులలోనేనే । ధరమృగాదియాగె । తతులలోపలనేనె । బా యకపరిపూర్ణ । బ్రహ్మనేనేనూ ॥ఎన్ని॥ నాయందె గలుగుచును । నాయందెనిలుచుచును । నాయందెలయమొందు । నఖిలవిశ్వంబూ। యేయందుఅంటకను । నిర్వికారుడనైన । బాయకపరిపూర్ణ । బ్ర హ్మనేనేనూ॥ఎన్ని॥ మంత్రింబులెనైన్నన మరియుచిదూప్రుచే। మం త్రార్థమ్మెల్లను । మరిచిన్మయంబూ । మంత్రిఫలమానంద । మరిస చ్చిదానంద । మంత్రిమేనెనొదూ । మరిసాధువులకూ ॥ఎన్ని॥ అ న్నిమతములలోనె । అన్నిరూపములైన । పన్నుగావేదాంతపరమా త్మనై । అన్నావధూతనై । అణచివిజయంబునై । యున్నట్రివాద నే । నొక్కడనెకాదా ॥ఎన్నివుపదేశములుయేగణించెదనో । అన్ని టికిమూలమయిూ । యాత్మనేనై యుండి॥

శ్రీఅన్నావధూతస్వాములవారి ప్రణీతంబైన జ్ఞానాష్టకములున్నూ
కృతిన్ని సమాప్తః॥

మద్గురువరు శ్రీహానుసేదాసు ప్రణీతంబైన సచ్చిదానంద కృతులు॥

హిందుస్తాని భైరవిరాగం—అటతాళం॥

గురూచరణసరసిజముల । గురినిల్పరా । మరుపుమెరుకలేని స్తితము । మహిమగాంచరా ॥గురు॥ పరిపూర్ణబోధబైలె । భావమందరా । అరయుభావ । భావములకానందమాదెరా ॥గురు॥ సర్వశాస్త్రో । క్తమో । మోక్షయని । స్మృతులుబల్కగా । నిర్వికల్పమూనజెందు। నీవుబాలకా ॥గురు॥ రక్తస్వేతనీలపీత కృష్ణవర్ణమైౕ। ముక్తికాంతదాటియాపల । మురయుచుండరా ॥గురు॥ కలదులేదను చుబలుక। నలనిగాదురా । కులభమునుగురుకరుణచేత। జూడనీవెరా॥ గురు॥ గురుదాసన్నగతయనుడాని । స్మరణజేయరా । ధరను అన్నావఘూతగురుని। మరుగుజేరరా ॥గురు॥ ధరనుగోహాళి । పురనివాసుడత డెయూనరా । వరహానుసేదాసుడై । వర్ధిల్లుచుండరా॥ గురుచరణ సరసిజముల । గురినిలపరా॥

కాంభోదిరాగం—అటతాళం.

పల్లవి॥ గంగాయమునాల్గూడీ । ఘనమైనాసరస్వతీ॥ అనుపల్లవి॥ పొంగూచుప్రవహించే । పోడీమచ్చటరా॥ ॥గంగా॥ చరణములు॥ అంగజారిబ్రహ్మవిష్ణూ । నంటియుండేవచ్చటా । చంగల్వకోనలోపల । రంగులయ్యేదచ్చటా । సంగమైయియ్యానదులుమూడు। [illegible]సనుండేదచ్చటా । లింగాగ్రము । భంగమైయియ్యా । లీనమయ్యేదచ్చటా ॥గంగా॥ నాదబిందుకళలపైగా । నాత్మ వెలిగేదచ్చటా । [illegible]దముడిగి యింద్రియములు । పీచమణచేదచ్చటా । నాదముడిగి [illegible]న్న దెలసీ । మోదమందేదచ్చటా । సాధుజనులూ దృష్టినిలపే । [illegible]లోకామచ్చటా ॥గంగా॥ చిత్తజూనిపరిమార్చి । చిత్తుబాసేద [illegible] । సత్తుదెలసిసమరసంబు। సాధించేదచ్చటా । వాత్రిలేకనెలు [illegible]డే । ఓంకారమచ్చటా । హత్తుకోనిహంసలెపుడూ యాడు [illegible]చ్చటా ॥గంగా॥ సూర్యచంద్రులుఅంటరాని । వేల్పులుండే

దచ్చటా । సాంద్రమైనధూమ్రమంపల । సోపానమచ్చటా । యిం ద్రనీలామధ్యమెరసే । నిస్సర్ణేఖామచ్చటా । భద్రమైనాసదవినంటె న । భావతీతా... ॥ నిలచినై లువాకనేర్చె । నేర్పుగ లిగేదచ్చటా । కలశ చంద్రమాపక్కటుగ్గా । కాంతియిచ్చేదచ్చటా । తలపులాగి పరబ్రహ్మం । తత్వమందేదచ్చటా । చెలువుమీరగ స ర్వభాగ్యంబులు । చేదింపేదచ్చటా ॥గంగా॥ ముక్తికాంతానివాసించే । ముక్తపట్టణమచ్చటా । భక్తికలిగేఅన్నయోగులు । భజన జేసేద చ్చటా । రక్తిగలిగెసహస్ర । రాజీవమచ్చటా । ముక్తిమీరగ హంశేఖదాసు । నొనరబలికినదచ్చటా ॥గంగాయమునాల్గూడి ఘ నమైనసరస్వతీపొంగూచు ప్రవహించే పోడచుచ్చటరా॥

కళ్యాణిరాగం—అదితాళం

యేడుగిరులపై । మేడలోననొక చేడియుందిచూడు వోమన సా । చేడియుందిచూడు । జోడుబాయకాహంసోహంబని । గూడు ప్రణవమెపుడు॥ యేడుగిరుల॥ కోటిసూర్యచంద్రాంగ్నులకాంతులుదా టిగ విలశిల్లూ । మేటిత్రికూటకవాటముదెరసితే । పేటునందెగల్గూ ॥యేడు॥ గంగసరస్వతి యెమునలుగూడిన । ఘనమేరువనొందూ । రం గుగవిద్యుల్లేఖాజ్యోతి । రమణితో యెలిగుందూ యే॥డు॥ నాదబిందు కళనంటుకనచ్చట । పాదుకోసియుండూ । వేదాంతంబిదివేట్కతో దెలసితె । వాదములుడిగుండూ ॥యేడు॥ నవచక్రంబుల కప్పలనిరత ము । భవనములనునిండీ । భవహరమ్మెయది । భావ్యము లేకాయవి రళముగనుండూ ॥యేడు॥ ధరణిలో అన్నవధూతగురువులా । పర బ్రహ్మండనుచూ । వుర్విలోహంశేఖసర । దాసుడవైనిలపరిపూ ర్ణ మెగాంచూ ॥యేడుగిరులపైమెడలోన । నొకచేడియుందిచూడూ వోమనసాచేడియుందిచూడూ । జోడుబాయకహంసోహంబని । గూ డుప్రణవమెపుడు॥

కాంబోదిరాగం—అటతాళం

పల్లవి॥ కాయామే పంజరం । కంబ్రిహ్మంపక్షిరా ।అనుపల్లవి॥ శ్రీయాతుడెల్లిపోతే । కాయాము త్తదిరా ॥చరణములు॥ మాయా బ్రితుకే । నమ్మినుకాగాయమే మెుమెరుగవ్వా । పాయరానిసంసారా । బద్ధుడైయ్యామునిగనో । కోయలేకఖర్మభంనము । కోతివలె నూతిరిగనో । వాయువెళ్లిపోతే దేహాము । వట్టికట్టెని తెలియవ్వా । కా॥ మురికిమెుడలేనిజంబాని । ముందుగానక । మురిశేవ్వా । నరములెముకలు । కసురుతిత్తులు । గలశియున్నదిగానవ్వా । నరకకూపము । తరుణిపొందని । సరసమోహాంబిడువవ్వా । వరచిన్మయుంబై వెలుగుచుండె । పరమపదమేగానవ్వా ॥కా॥ పంచతత్త్వామూలుగూడి । పంజరంబాయరా । అంచితముగాపృథివియవ్వా । వాయువగ్ని గూడెరా । పంచవన్నెలరామచిలుక । పరగనెపమేజేశరా । వాంచకులకూ దెలియరాదు । వొక్కడేదేమూడురా ॥కా॥ బొమ్మలాటా తీరునుండు । పొందునాయీజగమురా । నమ్మరాదుస్వప్నతుల్యము । నటనజంత్రికాడురా । తొమ్మిదిద్వారాలకొంప । తొందరెంతో జేసూరా । కుమ్మరానిసమముదీని । కుముదజోలిజేసురా ॥కా॥ తల్లి దండ్రిలుయన్నదమ్ములు । యెల్లజగముకల్లరా । వుల్లమలరగబంధుమిత్రిలు । వొక్కరెంటారారారు । యిల్లువాకిలిధనముధాన్యము । అన్నిజడంబన్నరా । తల్లడంబుజెందకపరతత్త్వమీవేకానరా ॥కా॥ ప్రాటికుండా చేయిజారి । వక్కలైనచందమూ । బూటకంబు మందమతులా । పొందుబాసియుండుమూ । పాటించియవ్వనంబు । పట్టినిలిపీహామమూ । నాటకుండనాన్నవఘూత । నట్టికానావచ్చూనూ ॥కా॥ చచ్చెవారినిజూచినీవు । సమరసంబెరుగవో । చచ్చిచావానట్టిదారి । సారమే మెుమెరుగవ్వా । వచ్చిపొయ్యేదేదిలేక । వైపుదెలసియుండవ్వా । మచ్చికలరగహుశేటదాసూ । మహిమనిట్లు [illegible] । కాయామేపంజరా । కంబ్రిహ్మంపక్షిరా । శ్రీయు

తుడెల్లిపోతే । కాయముత్తాదిరా॥

కళ్యాణిరాగం—ఆదితాళ ।

వేదశాస్త్రములవివరముదెలియక । సాధుజనులతోడా॥వోమనసా సాధుజనులతోడా॥ వాదభేదములవదలిన । దొరకదు వసుధ లోయికముక్తి ॥వే॥ నిర్విశేషనిరంజన । నిర్గుణనిర్మలపరిపూర్ణం । సర్వాతీతంసత్యమనంతం । సమరసవిజ్ఞానం । నిత్యాద్వైతంనిఖిలాధారం । నిస్తేజంనాశం । ప్రత్యగాత్మపరమాత్మాభేద । భవహారకం బ్రంహ్మం ॥వేద॥ యెట్టిదేహిసముష్టిశ్వరుడని । దృష్టమనుకనుగొనవె । అష్టదళంబులకావలదృష్టిని । నిష్టనిలిపినునావే ॥వే॥ సర్వంఖల్విద బ్రంహ్మంబనుచును । శృతులనువినలేదా । పుర్విలోపలశేషవరదా సునిపలుకులు । వొప్పగవినరాదా ॥వేదశాస్త్రముల వివరముదెలియక సాధుజనులతోడ॥

శ్రీహుసేన్ బ్రంహానందయోగి
ప్రణీతంబైన కృతులు
సమాప్తః

హరి ఓం.

శ్రీగురుభ్యోనమః.

అస్మద్గురుపరంపరస్తోత్రం॥

శ్లో॥ అస్మద్గురుసమారంభాం । సుకరాజాఋషిమధ్యమాం ।
బృహద్వాశిష్టపర్యంతాం । వందేగురుపరంపరాం॥

అస్మద్గురుస్తోత్రం॥

శ్లో॥ మహమ్మదుశిలారుసత్పుత్రం।భాష్యతత్వార్థకోవిదం ।
అన్నయార్యగురోశిష్యం । ఉసేనదాసుగురుంభజే॥

శ్లో॥ గురుబ్రహ్మం గురుర్విష్ణు । గురుదేవోమహేశ్వర ।
గురుసాక్షాత్పరబ్రహ్మం । తస్మైశ్రీగురువేన్నమః॥

శ్లో॥ అన్నానధూతదివ్యశ్రీ। చరణాంబుజ షట్పదం।
హులుసేకాదాసస్య సంశిష్యం। నాగానందగురుంభజే॥

నాగానందంగారు చెప్పిన వేదాంతకీర్తనలు॥

పరమగురుస్తుతి స్తోత్రం॥

బిళహరిరాగం—అటతాళం॥

పల్లవి॥ మహారాజువలె నున్నాడమ్మా। మాఅన్నానధూతానుజూడమా॥ అనుపల్లవి॥ మహారాజువలెనుహా। వాఖ్యార్థములు దెలిపి। మనపూర్ణమునకేసి। మహదేవదేవుండై॥మహా॥ చరణములు॥ యేకాంతమందున్నమేడలో। యేకాంతకూటమైనవీధిలో। ముక్తీకాంతను గూడి। మూడులోకములాకు। మూలాధారమున్నాడు॥మహా॥ నిత్యాద్వైతమైనాడూ। నీల జ్యోతిలో నిండీయున్నాడు। నిత్యాద్వైతమై। నిఖిలాధారామై। సత్యజ్ఞానానంద। సర్వాపరిపూర్ణామై॥మహా॥ ఆదికిమూలామైనాడూ। ఆనాదినుంటికాలువైనాడూ। ఆదీకిమూలామై। అంతర్యాభావ్యుడై। ఆదీఅంత్యములేని। ఆనఘూతిరామూడై॥మహా॥ భక్తితో జ్ఞానామూనందీ। తాపూర్ణకివేడుబ్రాయనుండు। ధరలోహులుసేకాదాసు। ధన్యానీకృపవడసి। దేవాంగినంతో చేసన నాగనందాముా॥ మహారాజువలెగూర్చున్నాడు। మాఅన్నానధూతానుజూడమా॥ ౧

దర్బారురాగం—అటతాళం

పల్లవి॥ పండూవింతజూడారమ్మా। దీనిభావాము దెలియరేమ్మా॥అనుపల్లవి॥ పండూవింతయెంతో। బయలైయున్నాదీ। పాలూమాలినట్టిపశుప్రాలుయెరుగరూ॥పండు॥ చరణములు॥ సప్తాసముద్రాలునిండీ। సర్వసాక్షిగా వెలుగూచూనుండీ। సాక్షిగా వెలుగుచూ। సారాముతో పండూ। సాధూలపరమైయున్నాదీపండూ॥పండూ॥ సాధూలపరమైనపండూ। ఆరుపారాలపైగానేయుండూ। ఆరుపారాలెక్కేఅధికారికబ్బానూ। ఆహాయెరుగనివట్టి। లోబూలక

ట్చాదూ ॥పంచ॥ మింటిమంటికినిండియున్నాదీ । అయిదుపొరలు గప్పుకోనీయున్నాదీ । అయిదుపొరలుదీసీ। అన్నావధూతాగురు । ఆకాలిలే కానుఆరాగించున్నారూ ।పంచ॥ పంచుజాడలుదెలియకుం టి । హాలుశే దాసూని శేవించీగంటి । పంచుజాడబట్టి । పరములో జే రితీ । నాగానందస్వామినామాము దెలిపితీ ॥పంచువింతజూడరంమ్మా దీనిభావామూదెలియూరెకొమ్మా ॥౨॥

మధ్యమావతిరాగం—అటతాళం.

ఆదీశంకరిగౌరిఅంబికాగౌరీ । ఆదిమధ్యాంత । శూన్యంబైన గౌరీ ॥ఆ॥ నీలంపుజ్యోతిలో । నిలచున్న గౌరీ । ఫాలాభాగములోనా పల్కైనగౌరీ ॥ఆ॥ కుండాలిపైనాను । గురినిలిపెగౌరీ । యేడూమే డలమీదూ వాలిగేటిగౌరీ ॥ఆ॥ మేరూశిఖరమునందూ । మెరిచేటిగౌ రీ । నిర్వికల్పగౌరీనిర్వాణిగౌరీ ॥ఆ॥ అన్నావధూతైన । గన్నాదెగౌరీ। దాసాహులశే దాసూదరిజూపెగౌరీ ॥ఆ॥ రావూరిపేటనివాశివై గౌరీ। నాగానందమునిపుడూ । నాదుకోగౌరీ ॥ ఆదిశంకరిగౌరీ । అంబికా గౌరి । ఆదిమధ్యాంతశూన్యంబైనగౌరీ ॥3॥

ఆరభిరాగం—ఆదితాళం.

పల్లవి॥ శ్రీగురుచరణాంబుజములెగలియుని । చిత్తమూనిల చేదెన్నటికో ॥అనుపల్లవి॥ బాగుగపరమానందముజెందే । త్యాగై యుండేదెన్నటికో ॥శ్రీగురు॥ చరణములు॥ తొమ్మిదికంతల తోలు తిత్తిపై । భ్రమయుడిగుండేదెన్నటికో। బ్రంహ్మారంధ్రమున। బ్రంహ్మ కూటమున॥ భ్రమగలిగుండేదెన్నటికో ॥శ్రీగురు॥ యిడపింగళగని । సుషుమ్నాంతమున। ఝుడియకనుండేదెన్నటికో। అండపిండబ్రహ్మాం డముతానై । నిండుకనుండేదెన్నటికో ॥శ్రీగురు॥ నివారసూకం । కవాటమెత్తిసవారిజేశేదెన్నటికో । శివాశివాయని । శివోహమస్మిని। సిద్ధులజేరేదెన్నటికో ॥శ్రీగురు॥ అన్నావధూతను । వెన్నెలవెలు గున । కన్నులజూచేదెన్నటికో । మన్నుమిన్నుయొక సున్నజేసుకొని।

మహాప్రభువైయ్యేదెన్నటికో ॥శ్రీగురు॥ ధరలోరావురిపేటలో । నా
గానందమునెరిగేదెన్నటికో । హరిహరబ్రహ్మల । యండజేరుకొని।
అవలజేరేదెన్నటికో ॥శ్రీగురుచరణాంబుజములెగతియని । చిత్తముని
లచేదెన్నటికో ॥౪॥

కళ్యాణిరాగం—ఆదితాళం.

పల్లవి॥ యెందుకుయీకలిమాయకు । యీలాభ్రమశేవే । నీవేలాదెలియావే॥ అనుపల్లవి। నీవేలదెలియవే । మనసా । యీలదెలియవే ॥ సందులేకయున్నబ్రంహ్మ । సందిదెలియవే । యీనందిదెలియలేనివారి । సరసమొదలవే । నీవేలదెలియవే । నీవేలదెలియవే । మనసా । వేలదెలియవే ॥యెందుకు॥ కంటిమింటిరెంటినడుమ । వంటుదెలియవే । యీవంటుదెలసి । కంటిపాపనంటికూడవే । నీవేలదెలియవే । నీవేలదెలియవే । మనసా । వేలదెలియవే ॥ యెం॥ చూపులోనెచూడజగము । నూన్యమాయనే। రేపుమాపులేకయేక । రూపమాయెనే । నీవేలదెలియవే। నీవేలదెలియవే। మనసా। వేలదెలియవే ॥యెం॥ యెరుకబుట్టుచోట। వెరుకలీనమాయనే। మరుపులేకచూచెవాడె। లేకపోయెనే। నీవేలదెలియవే।నీవేలదెలియవే॥ మనసాయీలదెలియవే ॥యెం॥ తానెతానెబ్రహ్మమైతే । దైవమేడనే ॥ తానెదైవమానెశృతికిసాక్షియాయనే । నీవేలదెలియవే। నీవేలదెలియవే । మనసాయేలదెలియవే ॥యెం॥ ధారుణిలోహు శేషదాసుదారిదెలిపెనే । దారిదెలసినాగనందం ॥ ధన్యుడాయెనే। నీవేలదెలియవే। నీవేలదెలియవే। మనసాయీలదెలియవే। యందుకుయీకలిమాయకు। యీలాభ్రమశేవే ।౫॥

కాంభోజిరాగం—ఆదితాళం.

పల్లవి॥ యీలానీకిదివొట్టి। మాయాలోకముజోలీ। చాలించు। చాలించురా ॥అనుపల్లవి॥ సతులాసుతులజూచి। సంపత్కరముజూచి। జాలిబొందెదవేలరా ॥యీలా॥ చరణములు॥ కాలాయముడునీపై । క

దచీవచ్చేటివేళా। కలిమాయద్దామురామురా। తనువూవిడచిజీవితరలీ పో య్యేటివేళా। తనవారడ్డమువచ్చేరా ॥యా॥ పరిపూర్ణనిర్గుణా। బ్ర హ్మమైనగురునీ। భావామూచేపట్టరా। భావాముచేపట్టీ ॥ పదియారు బోగొట్టి। పాలాభాగముచేరెరా ॥యా॥ పాలాభాగముజేరి। లీలానం దముజెందీ। వాలాలాడుచునుండరా। అన్నయ్యగురువుల। కన్నా హులశేషదాసు। కన్నాజగములేదురా ॥యా॥ ధరలోరావూరిపేట। పురమందువెలసినా। నాగానందముపలుకేరా। నాగానందముపల్కు- నాలాకించిమాయా। నమ్మాయుండితెచాలురా ॥యాలంనీకిదివొట్టి మాయాలోకముజోలీ। చాలించు। చాలించురా ॥౬॥

శంకరాభరణరాగం—ఆదితాళం.

పల్లవి॥ వాదభేదమొదలెరా। వాంఛలెల్ల తొలిగెరా। సా రమైనగురుని బోధ। స్వామికృపనుగల్గెరా। జంటస్వరమునంటిరా। యేడింటిపైగనుంటిరా। పండువెన్నెలాలోజేరి। పరముజూచుచుం టిరా ॥వాద॥ ముద్రిలన్నిమునిగెరా। మూడుగుణములణిగెరా।ముం దువెనుకలేనియేక। మూర్తినట్టె గంటిరా ॥వాద॥ చూడచూడనీవె రా। చూచెదేమిలేదురా। పట్టుదప్పకుండజూడ। పట్టపాగులాయు రా ॥వాద॥ పట్టపాగులాయరా। పగలురెయ్యిబోయెరా। పదీనాల్గు భువనమూలు। పరిపూర్ణమాయరా ॥వాద॥ యుగములెట్లుబోయె రా। జగములెట్లుబోయెరా। యుగముజగములేనిచోట। నిదుర జచ్చిపోయెరా ॥వాద॥ నిదురజచ్చిపోయెరా। నిర్వికల్పమాయెరా। వరహులశేషదాసుగురుడు। వక్కడేదిక్కాయరా ॥వాద॥ వక్కడె దిక్కాయరా। నైపుదెలనుకుంటిరా। నాగనందమానెపేరు। నా ల్గుదిక్కులాయెరా ॥వాదభేదమొదలెరా। వాంఛలెల్ల దొలగెరా। సారమైనగురునిబోధ। స్వామికృపనుగంటిరా॥

కాంభోజిరాగం—అటతాళం॥

అనుదినమూగురుభజనా। యాత్మాలోనిలచేనాకింకేమింకే

మీ॥ అనుపల్లవి॥ నేనూనీవనెగుణమూ నిర్గుణమూయూ । నాకిం కే
మిం కేమీ। అను॥ చరణములు॥ ఘటముల॥జూడ । యొకటిగాదో
చేనాకిం కేమిం కేమీ । యూఘటములో నెగురూ । మఠమందూ జే
రేనాకిం కేమిం కేమీ॥అను॥ అహంకారమనెగుణమూ । హతమూమె
నయ్యానాకిం కేమిం కేమీ । ఓంఓంకారమనెగృహ । వైపూగాదార
కేనాకిం కేమిం కేమీ ॥అను॥ సప్తకోటిమంత్రా సారాముదారికే ।
నాకిం కేమిం కేమీ । ప్రాప్త మూయనయ్యా । వరమూర్థపదవి నాకిం
కేమిం కేమీ ॥అను॥ సంచితమనెఖర్మా । సమసిపోమె నాకిం కేమిం
కేమీ । పంచావన్నెలనదరి । వూలపానుపాయ। యిం కేమిం కేమీ॥
అను॥ వారుగూతరుగులేనీ । గురుకృపాదారికే నాకిం కేమిం కేమీ।
పరిపూర్ణ మొకరీతీ । బైలూగాదో చేనాకిం కేమిం కేమీ ॥అను॥ తిన్నా
గాభ్రూమధ్యామందునాగాచీతీ । యిం కేమిం కేమీ। అన్నయార్యు
లగూరు । సన్నిధిజేరితీ । యిం కేమిం కేమీ ॥అను॥ యోగాములే
పేటీ । భీగాముదార కేనాకిం కేమిం కేమీ । నాగానందగూరూ। బో
ధాకన్న లేదిం కేమిం కేమీ ॥అమదినమూగురుభజన యాత్మలోనిల
చే నాకిం కేమిం కేమీ । నేనూనీవనెగుణము । నిర్గుణామాయూ నా
కిం కేమిం కేమీ॥ ౮

ఆరభిరాగం—ఆదితాళం॥

పల్లవి॥ బ్రాహ్మణులెవరో । శేవజేసెదను । బ్రహ్మకుమూ
లము దెలుపరయా। అనుపల్లవి॥ సమ్మతిసద్గురు । ధర్మముచేకొని ।
నిమ్మతితో నేవేడెనయా ॥బ్రా॥ చరణములు॥ కందువపక్షుల రెంటి
కి నడుమను । మింటికిమొగువై యున్నదయా । అందుయిందు। యం
దనక యేకమై । నందులేక నేయున్నదయా ॥బ్రాం॥ పరాత్మయదియై
పరంజ్యోతియై । వారుగుతరుగులేకున్నదయా । నిరాకారమై । నిర్వి
కారమై నిలిచియేకమైయున్నదయా ॥బ్రాం॥ నరసురవరులకు । నడి
నాళంబున । గురునాథుండై యున్నదయా । హరిహరబ్రంహల । కా

దిగురువే । జేపరఃబ్రింహ్మమై యున్నదయా ॥బ్రాం॥ మూలముకాల ము । లేకనెప్పుడగాతముగానే యున్నదయా । మూలముదెలుప ను । ముగ్గురుమూర్తుల । కలపిగాక నేయున్నదయా ॥బ్రాం। గురున కుగురువై । హరునకుపరమై । స్థిరకాలంబునయున్నదయా । మేరు శిఖరమున । మెరుపులుదాటుక। బైలులో బైలై యున్నదయా ॥బ్రాం॥ సన్నమదిడ్డిన । తిన్నగజూచితే । యున్నతముగ తానున్నదయా । అ న్నవధూతను । గిన్నమహాత్ముల । కన్నులనెలుగై యున్నదయా ॥బ్రాం॥ దేవదేవదేవాంగికులజుడే । నాగనందమైయున్నదయా । శి వలేకగురుకరుణగలుగదని । దేవభాషగురుతున్నదయా ॥ బ్రాహ్మణు లెవరో శివజేసెదను । బ్రింహకుమూలముదెలుపరయా । సమ్మతిప ద్గురుధర్మముచేకొనినిమ్మదితో నేవేడెనయా॥ ౯

కాఫిరాగం—ఆదితాళం.

పల్లవి॥ మురికిడొక్క కేటిమురుపురా ॥అనుపల్లవి॥ వోరోరిజీవ ముందువచ్చెగతులుదెలుపురా ॥చరణములు॥ మురికిడొక్కకేటిమురు పు । ముందువచ్చెగతులుదెలుపు । సతములేని దేహములకు । చాల భ్రిమలుయాలమనకు ॥మురికి॥ బొమ్మలాటతీరుజగమురా । వోరోరి జీవా । బొమ్మవచ్చిబొమ్మబోయెర । బొమ్మలాటతీరుజగము । బొ మ్మవచ్చిబొమ్మబోయె । వేషమాడినిలచిమూరు । వేషమొచ్చియా డినట్లూ ॥మురికి॥ గుడ్డివానికద్దమేలరా । వోరోరిజీవా । గాడిదెలకు నుగంధమేలరా। గుడ్డివానికద్దమేల। గాడిదెలకునుగంధమేల। చెప్ప నములేకుక్కలాకు ॥ చెరుకురసముతీపుయాలా ॥మురికి॥ మొద్దులాకు మోక్షమేలరా। వోరోరిజీవా । బుద్ధిలేనిజ్ఞానమేలరా। మొద్దులాకు మోక్షమేల। బుద్ధిలేనిజ్ఞానమేల । చిత్తసుద్ధిలేనిపూజ । జేసియాలజే యుకేలా ॥మురికి॥ వరహాలుశేట్దాసుడంటరా। వోరోరిజీవ । వాంఛ లెల్లవదలెనంటరా। వరహాలుశేట్దాసుడంట। వాంఛలెల్లవదలెనంట వక్కరీతినుండెనంట । నాగనందమైసదంట ॥మురికిడొక్కకేటిమురు పురా॥ ౧౦॥

కమాచిరాగం—ఆదితాళం.

పల్లవి॥ సాంబాశివాయాయనావే। నామనసవినిమనసా। సాంబాశివాయాయనావే ॥అనుపల్లవి॥ సాంబశివాయని। సద్గురుచరణాంబాయక అనుదినమాత్మలోమరువక ॥సాం॥ చరణములు॥ ఆరామెట్లాదీతాంబురా। తంతికిమూధారం। హంసానేబిరటాదిష్వమా। ఆరుమెట్లు। తంబురమీటుచుహరీ। అష్టదళముపైఆసనమేసుక ॥సాం॥ నాదుబిందూనిగూఢమూ। కళలోనిమ్కళవై। తానానేనిజమూ। తెలియుమా। నాదుబిందుకళ। వంటుకచ్చట। పాదుకోనిపరమామృతముగోలుచు ॥సాం॥ దాసాదాసానీనేమమా। హరిశేదాసునిగని హరిదాసదాసానివేమమా। దాసదాసహరిదాసులకృపగని। నాగనందమనినరహరిజేరుక ॥సాంబాశివాయాయనావే। నామనవినిమనసా సాంబాశివాయాయనావే॥ ॥౧౧॥

శుద్ధకాంభోజి—ఆదితాళం.

పల్లవి॥ చూపులోచూపూజూడరా। సుస్థిరామతివై। చూపులోచూపూజూడరా ॥అనుపల్లవి॥ లోకవార్తలకూమరిగీ। గాధలూబడకనీవూ ॥చూపు॥ చరణములు॥ గంగయమునాలూగూడినా। సారస్వతినడుమా। లింగమున్నాదీచూడరా। లింగమెరుగానిదుర్జనా। సంగతీ। నెడాబాసీ ॥చూపు॥ సూర్యచంద్రులాగలుకునా। సోపానామెక్కీ। సుందరున్నాదీచూడరా। సుందరిసొంపూజూచీ। సంచితమిడాగోసీ ॥చూపు॥ పంచవన్నెలూదాటుకా। పండూవెన్నెలా। పైలుపరుగూనాబాకగా। హంసుడేఅన్నావాధూతా। గురునిగుర్తెరిగినీవూ॥ చూపు॥ నాదభేదామూలిమవరా। వరహరిశేదాసూ। వాక్యసారామూదెలియరా। వాక్యసారామూవడసీ। నాగనందమునుదెలసి ॥ చూపులోచూపూజూడరా। సుస్థిరమతివై ॥౧౨॥

కళ్యాణిరాగం—అటతాళం.

పల్లవి॥ పూర్ధ్వపూర్ణం।అధోపూర్ణం।మధ్యపూర్ణమురా। మ

ధ్యపూర్ణంబైనబ్రహ్మం మహిమగనవలెరా ॥పూర్ణ॥ చీమలందున
దోమలందున। శివునిమహిమేరా। శివునిమహిమను। గన్నవారెసిన్న
లనుకోరా ॥పూర్ణ॥ యింతగలడని। అంతులేడని। చింతలేటికిరా ।
బ్రహ్మంయెందుజూచిన । బ్రహ్మమహిమే । పక్కమైనదిరా ॥పూర్ణ॥
యేకమైనదిగన్నవారికి । లోకమేడదిరా । యేకమెరుగని । నరులకు
కులోకమున్నదిరా ॥పూర్ణ॥ యేకమేయెకాకరింపై। వెలుగుచున్న
దిరా । వెలుగులోపల । వెయ్యిరేకులకమలముమున్నదిరా ॥పూర్ణ॥
వెలుగుకవ్వల వెలుగుజేసితే । వేడుకున్నదిరా । నేడుకలో । అన్నావ
ధూతను। మరచియుండకురా ॥పూర్ణ॥ ధరనురాపురిశేటపురిమున ।
దైవభావమురా । హరిశేఖదాసునయతో । తెలిపదేవననాగనంద
మురా। పూర్ణపూర్ణం। అధోపూర్ణం। మధ్యపూర్ణమురా । మధ్య
పూర్ణంబైనబ్రహ్మం। మహిమగనవలెరా ॥౧౩॥

కాఫిరాగం—అటతాళం

పల్లవి॥ నన్నూ నేనుజూచినానుగా ॥అనుపల్లవి॥ గురురాయుగా
కృపనూ।నన్ను నేనుజూచినానురా ॥చరణములు॥ నన్నూ నేనుజూచినా
ను । చిన్నిపాపనంటూకోని । పగలురాత్రిలేక వేలిగె । పరిపూర్ణము
లోనేనూ । నన్ను॥ నిద్రలోనెనిద్రజెలసితీ । నిర్మలమైనా పద
వీ । కంటిలోనెగలసీగాంచితి । యెప్పుడూయేవేళాగురిలో । తప్ప
కాగురు పాదపద్మము। మక్కువాతోపూజాజేసీ। మాయామరచీ ॥న
న్ను॥ దినమునాకూలేకపోయెరా। అన్నావధూత।పరమదోవనాకుజూ
పెరా। పరమదోవబాట్టుకోని । పాతకములుగాల్చిహరిశేఖ । దాసు
నీ । శేవించిమొక్కి । నాగానందస్వామినంటి ॥నన్ను నేను జూచీ
నానురా । గురురాయుకృపనూ నన్ను నేనుజూచినానురా॥ ౧౪

కాంభోజిరాగం—ఆదితాళం.

యెవ్వారోయీపరిపూర్ణంబును । యెరిగినఘనులెవరో ॥ ని
త్యానందము జెందీవారు నిత్యూలయ్యేరే ॥నిత్యానందముజెందేవిధ

ము । నేర్పకొనవలెనూ । నిత్యానందము జెందెదేర్పు । నివార
నూకామే॥ నివారనూకమునందూనిన్నూ నిలువానియ్యాదే। నిలచి
నిలచియుంటినిన్నూ । కలువానియ్యాదే॥ కలువాకుంటేమళ్ళీమళ్ళీ।
కలచియుండావే । కలసియుంటె కనికర మొచ్చి । కలుపుకుంటాదే॥
కలుసుకోను । మళ్ళీఅక్కడకష్టమున్నాదే । నాలుగువేదములందు
న । నాలుగుమహావాక్యంబులలో। రుగ్వేదంబున । ప్రజ్ఞానం బ్ర
హ్మంబనికలచావే । యజుర్వేదమున । బ్రహ్మావివాహం । బనుచు
ను జెందవే॥ సామవేదమున తత్వమసీయని । తరిమికలుసుకోవే ।
అధర్వణవేదమునందునవాక్యం । అయమాత్మా । బ్రంహం॥ నా
లుగువాక్యములెరుగనినరులూ ॥ నరహరినెరుగారే ॥నాలుగుతెలిసి
న । ఘనులకుఅఖిలం । తానేఅయినాదే ॥ధారుణిలోవుల । అన్న
యార్యులా । ధర్మంబిదియేనే । యీధర్మము దెలిసిన ధన్యులకిక
నూ జన్మములేదాయే॥ గడపలో। మహాన్మదుశిలాను। సత్పుత్రుడే।
ఘాయన్నా। హుసేన్‌దాసుని। కృపనేనాగనందమే। ధన్యుడాయన
న్నా ॥యువ్వారో యీపరిపూర్ణం॥ ౧౫

కాంభోజిరాగం—అటతాళం.

పల్లవి॥ వెతలాదేహమునమ్మొతే । మనసానిన్ను । యము
డూ దండనజేసునే॥ అనుపల్లవి॥ వెతలదేహము సతము లేదని । హా
టము జేసుక గురునిపాదము । మరువకనుసేవించియుంటె। యముడు
యెక్కడదూరెమనసా ॥వెత॥ చరణములు॥ చెంచాలమతిని చెరించ
కూ। మనసానీవంచానబుద్ధి తలంచకూ॥ చిత్తచలనము లేక । షట్చ
క్రములు గడుపుక నడిమివాకిట । పంచవన్నెలపాన్పుమీద । పవ్వ
ళించియుండుమనసా ॥వెత॥ తీగమెరుపులుగాంచవే। మనసానీతిమి
రామెల్లను బాపావే। తీగెమెరుపులుగాంచితిన్నగ । దివ్యతేజము।
నంటిపెనగి । సోహమానవీధిలోనే । జొచ్చిఅమృతము గ్రోలుమన
సా ।వెత॥ వివరామెల్లనుతెల్పినట్టి। హుసేన్‌దాసుదయతో దెల్పితిట్టి

తప్పులంటే తప్పు వెలపెడి । ధాతలను సేవించనుంటి । తప్పులేని దితప్పులంటె । నాగానందము నొప్పుకంటి ॥ వెకేలా దేహము నమ్మితే । మనసానిన్ను । యముడు కండన జేసునే ॥ ౧౯.

కాంభోజిరాగం—అటతాళం.

పల్లవి॥ ఏడాజూచినగానీ । కోడూబాయక బ్రహ్మం । వ్యాపించియమటున్నాదే ॥ అనుపల్లవి॥ మేనూ మేడలుదాటి । మూడుగుణములుమీాటీ । యిడాపింగళ నాటీ । కూటస్థుండలి మేటీ ॥ఏడా॥ చరణములు॥ తెల్లగాలేనియు లేక । నల్లగాలేనియుబోక । రంగులేని యులేకా । బొంకూ లేమి యుబోక ॥ఏడా॥ పిలచిననలు కాదూ । నలుచీనాకులకాదూ । కలకాలమొ గతి । కనులాకాయున్నాని ॥ఏడా॥ చిన్నది యునుగాదూ । కొత్తపాత్రియు లేదూ । పన్నెలేమియు లేదూ । పనుపాత్రియము కాదూ ॥ఏడా॥ వెన్నెలాకంటెదీ । అన్న యూర్యావంటిదే । మొన్నోయుగములనుండీ । మిన్నగరియున్నాదే ॥ఏడా॥ ధరలోహాశేతదాసూ । పరయోగమును దెలసీ । నాగానందముజన్మా । ఖన్నాము లెడబాసే ॥ ఏడాజూచినగానీ । కోడుబాయక బ్రహ్మం । వ్యాపించి యమటున్నాదే ॥ ౨౦

శహానరాగం—అటతాళం.

పల్లవి॥ తత్వమసి । తత్వమసి । తత్వమసియనవే । తత్వమసియనుచునీ । దారిగనుగొనవే ॥తత్వమసి॥ అజ్ఞానమను కొంగలాగ్గరున్నారే । సుజ్ఞానమునబట్టె । సూత్రమొనగాడే ॥తత్వ॥ పంచపన్నులమేడపైకియక్కావే । మేడలోనున్నట్టి కాంతయున్నాదే ॥తత్వ॥ కాంతచుట్టూ ముగురుకావలున్నారే । మూడవన్నులుబెట్టి । ముంచుచున్నారే ॥తత్వ॥ మూడవన్నలుదాటి । ముక్తునవునీవే । ముక్తికాంతను అచటముద్దులాడావే ॥తత్వ॥ ముద్దులాడను కాంత ముఖముజూపాదే । గంగయమునలుమధ్యమూటబెట్టావే ॥తత్వ॥ మూటిపెట్టితె కాంత చూపుకందాదే । చూపులో నెచూపుస్థిరపరుచుకోవే ॥తత్వ॥

చూపులోనే నాపు స్థిరపరుచుకోవే । చూపులోనే కాంతశూన్యము య్యేనే ॥తత్వ॥ అంటుముట్టూ లేని । ఆపోజ్యోతిఅదియే । పరమపు రుషులగూడె । పతివ్రితానదియే ॥తత్వ॥ పరమపురుషులగూడె । పతి వ్రితానదియే । హంసనడిపించేటి అధికారినదియే ॥తత్వ॥ హంసన డిపించేటి। అధికారిఅదియే । మెరుకమరుపుల రెంటి నెరిగేటిదదియే ॥ తత్వ॥ మెరుకమరుపుల రెంటి । నెరిగేటిదదియే ॥ ఏకరూపముగాను । వెలిగేటిదదియే ॥తత్వ॥ ఏకరూపముగాను । వెలిగేటిదదియే । బయ లులోనిర్భయులు బ్రహ్మంబునదియే ॥తత్వ॥ బయలులోనిర్భయులు । బ్రిహ్మంబునదియే । నరహరి శేషదాసుగురు । వాక్యంబుఅదియే ॥ తత్వ॥ వరహరి శేషదాసుగురు । వాక్యంబునదియే । నాగనందస్వామి। నామంబుఅదియే ॥తత్వమసి॥ తత్వమసి। తత్వమసియనవే। తత్వమసి యనుచునీ । దారిగనుగొనవే॥ ౧౮

కేదారిగౌళీరాగం—ఆదితాళం.

పల్లవి॥ యింతలోనెయింతఆయరా । సద్గురునిమహిమ। యిం తలోనేయింతఆయరా ॥అను॥ పల్లవి॥ యింతలోనెయింతఆయె । చిం తలన్నిదొలగిపోయె। అంతరంగమూనఅది । అంత్యమేడ లేకపోయె ॥యింత॥ ॥చరణములు॥ యేడుకొండలాకుపైనరా । ఆకోడెతాను యేకబుసల్ పెట్టుచుండెరా । యేడుకొండలాకుపైన । యేకబుసల్ పెట్టుచుండె॥ కోడెతానుపట్టుదొరకె। కొదవలన్నిదీరిపోయె ॥యింత॥ కోడెతానుకోరవిషమురా । అరక్షణములోనె ॥ కొండలాదుమెగసి పాకెరా । కోడెతానుకోరవిషము । కొండలారుమెగసిపాకె । ఖండ ఖండమేమిలే । కఖండమైవెలుగుచుండె ॥యింత॥ చూడచూడచో ద్యమాయెరా । అన్నావధూత । సోహమూనెభావమాయెరా। చూ డచూడచోద్యమాయె । సోహమూనేభావమాయె । దాసపోషకూ డేహరి శేష। దాసుడేఆనందమాయె ॥యింత॥ పగలురేయిలేకపోయె రా । అబ్రిహ్మమహిమ । పగలుపట్టపగలుఆయరా। పగలురెయ్యిలే

కపోయె । పగలుపట్టపగలుఆయె । నాదుబిందుకళలపైన । నాగనం దగురుడుఆయె ॥ యింతలోనెయెంతఆయెరా ॥ సద్గురునిమహిమ । యింతలోనెయంతఆయరా॥ ౧౯

జంఝూటిరాగం—ఆదితాళం.

ఏటికేయీయాయిలను భ్రమలు । వినుమనజాలరే॥ చలనికలభ్రమ గ్నిజూచి । చెడినచందమే ॥ఏటికే॥ వాదభేదములకుమూలము । లోగ సియుండురే । వాదముడిగి మోనముండె । నెప్పుదెలియరే ॥ఏటికే॥ జోడుగుండ్లనడుమచిత్రి । మైనయున్నదే । మైనలోననాగకన్య । స రసమెరుగరే ॥ఏటికే॥ సరసమెరిగిసాధులకు । సారమున్నదే । సా రమున్నచోటులోనె । స్వర్గమున్నదే ॥ఏటికే॥ స్వర్గమూన నెందియు న్న । స్వాములెవ్వరే । స్వామిఅన్నదమూలగురుడె । వేదమెవ్వరే॥ ఏటికే॥ వసుధలోనహూలశేఖరాసు । వారిభక్తుడే॥నాగనందవాక్యమూ లు । నాలకింపరే॥ ఏటికేయీ యిలనుభ్రమలు । వినమనజాలరే॥ ౨౦

కాఫిరాగం—ఆదితాళం.

పల్లవి॥ గురూపదేశంబైనపిమ్మట । గుణముమంచిదైయుం డవలెరా॥ అనుపల్లవి॥ గుణముదెలియనీ । గుడ్డికుక్కలకు । గురూప దేశంబెందుకయా ॥గురూ॥ చరణములు॥ సాధుందర్శనమైనపిమ్మట । సాపుగధరబడి మొక్కవలెరా । సామునెరుగనీ । సంతగాడిదెలకు। సమరసభావం బెందుకయా ॥గురు॥ సాంఖ్యతారక మనస్కముమూ డూ । సాలుదెలుసుకొని యుండవలెరా । సాలుదెలియకనె । సత్పు రుషులమని । చాటుచుదిరిగెరు ॥ పశువులై ॥గురూ॥ పట్టుగ పెద్దల భావముదెలసి । పరవశుడై తానుండవలెరా । భావముదెలియక పది రేవారెము । బారెగొత్తులై చెడుదురయా ॥గురూ॥ నేటగుకాటుకప క్షులనడుమను । కూటంబై మరిగుండవలెరా । కూటములో అన్నా వధూంతగురు । స్వాములసన్నిధి జేరవలెరా ॥గురూ॥ వాసిగహూశేఖ దాసునినిర్మల । వాక్యంబిదిగో తెలియవలెరా । నాగనందమునిl నర

హారినెప్పుడు। నాత్మలోమరువక యుండవలెరా ॥గురూపదేశం బ్రైస
పిమ్మటా । గుణముమంచిదై । యుండవలెరా । గుణముదెలియనీ।
గుడ్డికుక్కలకు గురూపదేశంబెందుకయా॥ ౨౧

కాంభోజరాగం—ఆదితాళం.

పల్లవి॥ ఇప్పుడు దలచెదవా । గురునీ । అప్పుడు దలచెదవా॥
అనుపల్లవి॥ యిప్పుడు దలచితే । తిప్పలులేవూ । నిప్పాలయేట్లో ।
తెప్పలుదేలే । ఇప్పుడు దలచెదవా । గురునీ । యిప్పుడు దలచెదవా॥
చరణములు॥ చెప్పేవరాటమోనీకూ । చెవునేపట్టదుగా । చెప్పే
మాటలు చెవునెపెట్టవు । చప్పలుకొరికే । కుక్కచెడతవు॥ఇప్పు॥
పెద్దలనడతలకూ । భడవా బుద్ధులుచెప్పెదవా । పెద్దలనడతకు బు
ద్ధులుచెప్పే। యిద్దలపేగులు గిద్దలరా ॥ఇప్పు॥ నీతులుచెప్పెదవా।
భడవామాతనుదిట్టెదవా । నీతులుజెప్పుచు । మాతనుదిట్టుచు ।
కూతలుపెట్టుచు । కోతులకొడుకా ॥ఇప్పుడు॥ కాయమునమ్మకురా।
భడవా ప్రాయము నమ్మకురా । కాయమునమ్మి । ప్రాయముననమ్మి । కాలునిదెబ్బకు । తడబడిచచ్చెవు ॥ఇప్పుడు॥ నాగానందము
రా । జెప్పిన యోగానందమురా । నాగానందముజెప్పిన యోగము
నమ్మినవారికి పరమేభోగము । ఇప్పుడుదలచేవా । గురునీ । అప్పుడు
దలచెదవా॥ ౨౨

బేగడరాగం—అటతాళం.

పల్లవి॥ యంతోవింతైయున్నాదీ । పరిపూర్ణామూ । యెం
తోబయల్లైయున్నాదీ॥ అనుపల్లవి॥ యెంతోవింతనీనేనూ । యేమా
నిదెలుపూమూ । సంతాతా యొకరీతి । సాక్షిగాయున్నాదీ॥ యెం
తో॥ చరణములు॥ మాపూకూలోగానేననాదీ । ఆనాజ్యోతూలా
గానేయున్నాదీ । రేపూమాపనకుండా। దీపామూలేకుండా।చూ
పూపనకుండా । చోద్యమైయున్నాదీ॥ యంతో॥ పట్టూకూడా
నానోయున్నాదీ। దానిగుట్టుదెలియుట । కష్టమన్నాదీ । వట్టీమా

టలశేతా । పట్టుబడినన్నాదీ । గట్టిగాగురు నేవా । గాచుండుమన్నా దీ ॥యంతో॥ యేపాకోటులపైగాయున్నాదీ । తానూ మెవరికీ కానోయున్నాదీ । మూడూ యేరులదాటి । ముక్తివాకిట సూటీ । జాడా దెలియనివారి । కేడా లేనన్నాదీ ॥యంతో॥ వాసూనీవాక్యమిాదన్నాదీ । హరిశేషదాసునితో గాయున్నాదీ । వాసుదేవునిభక్తి । వరలానీవారికే । మోసామూ లేకాచేవున్నాదీ ॥యంతో॥ అందామూ లేకా నేయున్నాదీ । మూడా సుందారాత్ము నెలకొనియున్నాదీ । వందానాముగ నాగానందాముచెప్పిన । వరరాజయోగీ నేనన్నాదీ॥ ఎంతో వింతైయున్నాదీ । పరిపూర్ణాముా । నెంతో బయలై యున్నాదీ। ౧౩

కళ్యాణిరాగం—అటతాళం॥

పల్లవి॥ యింతమోహమేలానే । ఓమనసానీవిడిచిపెట్టవెందూకే॥ అనుపల్లవి॥ వింతలింతలు చేసినీవు । చింతలూ నొందెదవు మనసా । చింతలణచి చిన్మయానీ । చెంతనే జేరుండుమనసా ।యింత॥ చరణములు॥ చుట్టాపక్కములందారూ । ధనములుయుంటే । జూచీసంతోషించేరూ । ధనముపట్టుము లేక । దారిద్ర్యములు జెందడినేళలో బహు । చుట్టపక్కముచూచిపనీ । చూపరగిదనిగేలి జేతురూ॥ యింత॥ కోటిద్రవ్యముకూడినా । మనవానీ కోటికాలిగాదే ము । కాలములు కడ తేరినప్పుడు । కాలునీదూతాలువొచ్చి । కొంచుకొని పొయ్యేటి వేళలో । కోటిద్రవ్యము వెంటరాదే ॥యింత॥ మూడారువాకిళ్లుమూసీ । మనసా । ముక్తిద్వారమునందూనిలచీ । మూడుమూలలప్పైటెదెరచి । మూలమైనాఆపొజ్యోతిలో । పరమైకలసుండెసుఖమూ । యెప్పటికిదెలశేవె మనసా ॥యింత॥ అంధా సైకహరుసెగురునీ। మనసా। అనుదినమూ సుగుణాకారుండు। కోపతాపము చేశనీవు। గోడుజెందీయుండబోకూ। నాగనందస్వామిమాటలు। నమ్మియుంటేచాలునీకూ॥ యింతా మోహమేలానే। ఓమనసా॥ ౨౪

జాలికాంభోజిరాగం—అటతాళం॥

కనుగొంటి కనుగొంటినే । బూటకదేహం । కల్లానీ మేల్‌కొంటినే॥ మోహాకోటలపైనానూ । మేడలొనా కాంక్ష చేదేను కనుగొంటినే॥ చేదేస్నేహము జేసితి । శఖ్యము గానీ । పంచూవెన్నెలజూచితి॥ పంచూవెన్నెలలో పాలా । ఆసన చేసీ । బైలూపాక నేర్చితి॥ బైలూపాక నేర్చితి । భక్తిముగానూ । పరశివునీ శేవించితి॥ పరశివుని శేవించితి । అన్నవధూతా । పాదాబ్జములు జేరితి॥ పాదాభేదములుడిగినా । హులశేఖ దాసూ వాక్యము బలికించెనా శ్రీకాళహస్తిపురమందునా । నాగనందం కైవల్యపదవినొందే॥ కనుగొంటి కనుగొంటినే । బూటకదేహం । కల్లానీ మేల్‌కొంటినే॥ ౨౫

యదుకులకాంభోజిరాగం—అటతాళం॥

పల్లవి॥ దరిజూపికడతేర్చే । దాత అన్నవధూత । దైవమని వేడితిని గురుడా॥ అనుపల్లవి॥ ధరణిలో పలనాకు । దిక్కు యెవ్వరు లేరు। ధాత వేనీవంటిగురుడా॥దరి॥ చరణములు॥ జగములనునిర్మించె । జగదీశ్వరా నీవూ । చేరదీసుకొ నన్ను గురుడా । యెరుక మరుపులు రెండు । నే తావుబుట్టెనో। ఆ తావు నే జేర్చు గురుడా॥ దరి॥ పగలురాత్రినేను । పాలభాగమునందూ । పవ్వళించుంటినేగురుడా । చెక్కిదిరిగెను భూమి । చక్రంబులోవలా । నిలువలేకుంటినీగురుడా॥దరి॥ యోమతీతంబైన । పరిపూర్ణమునుజూచి భయముదోచెనునాకుగురుడా॥ భయములెల్లనుబాపి । పరిపూర్ణములో నన్ను । పదిలముగ జేర్చరా గురుడా ॥దరి॥ గాల్పుదేముల్లని । నమ్మి నమ్మక హులశేఖ । దాసునే నమ్మింటిగురుడా । నాగనందముచాల నమ్మియున్నాడనీ । నిలచికలచినుకోగురుడా॥ దరిజూపికడతేర్చే ధాతఅన్నవధూత । దైవమని వేడితిని గురుడా॥ ౨౬

కాంభోజిరాగం—అటతాళం.

పల్లవి॥మనసా నా మనసా ।నా మనసా।ఘనదేవగురుడుండే చో

